# గడ్డిపూవు

'వింధ్యవాసిని'



నాకూ, మురళీధరానికీ మధ్య పరిచయం ఉన్నది అని మాత్రమే చెబితే చాలదు ఎందుకంటే అతను నాకు ఇరవయ్యేళ్ళ క్రితంనుండే తెలుసు అలా అని మా ఇద్దరి మధ్యా చెప్పుకోదగ్గ స్నేహం ఏమీలేదు

'స్నేహం' అంటే, కులం, మతం, అంతస్తు, రంగు, రూపం వీటన్నిటికీ అతీతంగా, శాశ్వతంగా ఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడే బంధం అనుకుంటాను ఇద్దరు స్నేహితులున్నారంటే వాళ్ళు పరస్పరం తమ కష్టసుఖాలని ఒకరికొకరు చెప్పుకోవటం మాత్రమే కాదు, అవసరం అయితే కష్టాన్ని, నష్టాన్ని భరించి అయినా ఒకరికొకరు సహాయం చేసుకోగలిగి ఉండాలి అనిపిస్తుంది నాకు ఇలాంటి అపురూపమయిన సంబంధం ఏదీ నాకూ, మురళీధరానికీ మధ్యా లేదు నిజానికి అతను నన్ను గురించి ఏమనుకునేవాడో నాకు తెలీదు కానీ నాకు మాత్రం మొదటినుంచీ అతనిలో నాకు నచ్చని గుణాలు చాలా ఉన్నయి నేను చేయాలనుకునీ చేయలేని ప్రతీ పనీ అతను చేయటం, చేయగలిగి ఉండటమే మా ఇద్దరి మధ్యా దూరాన్ని అలాగే ఉంచేసింది ఇరవయి ఏళ్ళుగా పరిచయం ఉన్న వ్యక్తిని 'అతడు' అని వ్యవహరిస్తున్నానంటేనే, మాది ఎంత 'ఇంపర్సనల్' రిలేషన్ షిప్పో అర్థం చేసుకోవాలి

మా చిన్నతనంలో, మా నాన్న పైడి వీర్రాజు గారంటే ఎంత పెద్ద భూస్వామో మా పల్లెలోనే ఏమిటి ఆ తాలూకా అంతా తెలుసు మురళీధరం నాన్న, మా వూర్లో ఉన్న పది పదిహేనుమంది సన్నకారు రైతుల్లో ఒకడు కానీ మురళీధరం ఆయనకి ఒక్కడే కొడుకు. మా ఇంట్లో నా వెనకాల ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు ఉన్నారు

అప్పట్లో మా వూర్లో స్కూలు లేదు రామశాస్త్రి పంతులుగారు ఒక వీధి బడి నడిపేవారు మురళీధరం ఆ బడి విద్యార్థి ఆ పంతులుగారే మా ఇంటికొచ్చి నాకూ, మా చెల్లాయికీ చదువు చెప్పేవారు

నాకు పదో ఏడు వచ్చాక అనుకుంటాను పొరుగూరి హైస్కూల్లో ఫస్ట్ ఫారమ్‌లో చేర్చారు అదే సంవత్సరం మురళీధరం కూడా ఫస్ట్‌ఫారమ్‌ చేరాడు అసలు మా ఊర్లో పిల్లలెవరూ రామశాస్త్రి పంతులుగారి బడి దాటి ముందుకి చదివేవారు కాదు అప్పట్లో స్కూలుకి ప్రతీరోజూ మూడు మైళ్ళు నడిచివెళ్ళాలే తప్ప మరొక విధమయిన వాహనం దొరకదు

మొట్టమొదట స్కూలుకి వెళ్ళిన రోజు పంతులుగారు మురళీధరాన్ని మా ఇంటికి పిలుచుకు వచ్చారు ఎరుపుమీద పసుపు గీరలున్న చొక్కా పసుపు రంగు నిక్కరు వేసుకుని, ముందుక జారుతున్న క్రాపును చేత్తో ఎగరేసుకుంటూ నిలుచున్నది మా ఇంట్లో అయినా చూపులన్నీ వీధి మీదే పెట్టుకుని ఉన్న ఆ అబ్బాయిని నేను అదే మొదలు చూడటం అతని బట్టలరంగు చూడగానే నా కళ్ళు జిగేలుమన్నాయి అలాంటి బట్టలు వేసు కోవాలని నాకెన్నాళ్ళుగానో ఉన్న తీరని కోరిక మా నాన్నగారు నాకెప్పుడూ తెల్లనిక్కరు, చొక్కాలో తెలుపుమీదే చిన్న గీరలో, చొకిడీలో ఉన్న బట్టలో తప్ప వేరే కుట్టించేవారుకాదు మర్యాదస్థుల పిల్లలు ఇలాంటి బట్టలే వేసుకోవాలని చెప్పేవారు

మురళిని చూడగానే నాకు ఆశ్చర్యం కలిగించి విషయం మరొకటి ఉంది కొత్త ఊరిలో కొత్త స్కూలుకి వెళ్ళటం అంటే నాకు రెండురోజులు ముందునించే బెదురుగా ఉంది అందుకే నాన్నగార్ని కూడా రమ్మని అడిగాను మొదటిరోజు ఆయన మరేదో ముఖ్యమైన పని ఉన్నందువల్ల రాలేక, నన్ను కూడా తీసుకువెళ్ళేపని పంతులుగారికే అప్పగించారు అలాంటి భయపు ఛాయలేవీ మురళి ముఖంలో నాకు కన్పించలేదు

వెంట పంతులుగారు ఉండటం వల్ల, మా ఇద్దరి మధ్యా ఆ వేళ అంతగా మాటలేమీ సాగలేదు అంతదూరం అలవాటులేని నడక వల్లో, భయం వల్లో నాకు బాగా చెమటలు పోయటం చూసి, త

నిక్కరు జేబులోంచి చేతిగుడ్డ ఒకటి ఇచ్చి తుడుచుకొమ్మన్నాడు. మురళి "నీకేం భయంగా లేదా కొత్త స్కూల్ అని" అని నేనే అడిగాను.

"భయమా ఎందుకూ? అక్కడ మన క్లాసులో మన వయసు, మనలాంటి పిల్లలేకదూ ఉంటారు! మనలా కొత్తగా చేరుతున్నవారూ చాలామందే ఉంటారట" నాక్కూడా ధైర్యం చెబుతున్నట్లుగా అన్నాడు మురళి.

ఆ రోజు మొదల ఎనిమిదేళ్ళపాటు, ఆ మూడు మైళ్ళదూరం ఇంటినుండి స్కూలుకీ, అక్కడి నుండి సాయంత్రం మళ్ళీ పల్లెకీ యిద్దరం కలిసి తిరిగాము. తమాషా ఏమిటంటే మా యిద్దరి మధ్య సంబంధం అక్కడికే పరిమితం అయింది. ఇంటి నుంచీ బయలుదేరి స్కూలు చేరామంటే, ఎవరి దారి వారిదే. నా స్నేహితులు వేరు. మురళి మిత్రులు వేరు. ఈ తేడా మనస్తత్వాలకి సంబంధించినదే కానీ, అంతస్తులమీద ఆధారపడినది కాదు.

* * *

మురళి ప్రవర్తన, మాటతీరు ఎప్పటికప్పుడు, కొత్తగా, వింతగా కనిపించేది నాకు. అప్పట్లో లనేమిటి, ఇప్పుడయినా అంతే. అతను నా అంచనాలకి అందనంత దూరంలో ఉంటాడు ఎప్పుడూ.

మురళికి చిన్నప్పటినుంచే దేవుడున్నాడని నమ్మకం లేదు. అతను ఈనాటికీ ఏ దేవుడికీ దండం పెట్టి ఎరుగడు. "అంతా ఒట్టిదే. దేముడు ఉంటే ఎలు మనకెప్పుడూ కన్పించడేం? దేవుడెప్పుడూ మంచివారిని రక్షించి, దుష్టులను శిక్షిస్తుంటాడని మన పురాణం అయ్యవారుగారు చెప్తారుగానీ నేన్నమ్మను. అదే నిజమయితే మా అమ్మ ఎందుకు చచ్చిపోయింది? దేవుడుంటే మాత్రమేం? మనమాయన్నెందుకు తలచుకోవాలి? నమస్కారాలు చేయాలి? మనకేం మేలు జరిగిపోతూందని!"

మామూలుగా మాటకారి కాని మురళి, ఒకోసారి ఇలా గడగడా మాట్లాడేస్తే, వినటానికే భయంగా వుండేది- "అమ్మయ్యో! వీడుదేవుణ్ణింతగా తిట్టేస్తున్నాడే. అన్నీవిని ఆ దేవుడు కోపం వచ్చి మమ్మల్నేమయినా చేసేస్తాడేమోనని."

అప్పట్లో నాకు 'ప్రకృతి సౌందర్యం' అంటే ఏమిటో తెలీదు. మేము ఇంటి నుంచీ స్కూలుకు వెళ్ళేదారి వెంబడీ, పంట పొలాలూ, మామిడి, చీనీ తోటలుండేవి. నాకెప్పుడూ సమయానికి సరిగ్గా స్కూలు చేరాలని తొందర. మురళికిలాంటిదేమీ లేదు. ఏడి లోకమేనేర. ఎప్పుడూ ఏదో వెతుకుతున్నవాడిలా చెట్లు, పచ్చనిపైర్ల వయిపే చూస్తూ అడుగులో అడుగు వేసుకుంటూ నడిచేవాడు. అందులోనే చెప్పలేని ఆనందాన్ని అనుభవిస్తున్నట్లుగా ఉండేది మురళి ముఖం.

వసంతకాలం వచ్చిందంటే, మామిడితోటల్లో 'కూ' అని శబ్దంచేసే కోయిలలు అన్నీ మురళికి స్నేహితులే. "కుహూ" అని అరిచే ప్రతికోయిలకి అదే విధంగా తనూ జవాబు ఇస్తూ పోయేవాడు. ఈ 'పిచ్చి' నాకు నచ్చేది కాదుకానీ, నిర్మానుష్యంగా ఉండే ఆ దారి వెంబడి ఒక్కణ్ణే వెళ్ళగల ధైర్యంలేదు.

రాను రాను కోయిలలతో మురళి స్నేహం నోటితో ఈల వేస్తూ సంభాషించటం వరకూ వచ్చింది. పెదవులు సున్నాలా చుట్టి గాలి ఊదుతున్నట్లుగానే అచ్చం కోయిలపాటలాగానే శబ్దం చేసేవాడు. నామటుకు అప్పట్లో ఈల వేయాలని ఎంత మోజుగా ఉన్నా, ప్రయత్నం మాత్రం ఫలించింది కాదు.

మేము వచ్చేదారిలో మా ఊరికి చివరగా ఉన్న చిన్న కాఫీహోటల్‌లోంచి ఏవో పాత సినిమాల పాటలు గ్రామఫోను రికార్డులు వినిపిస్తుండేవి. ఆ పాటల్లో అక్కడొక ముక్కా, ఇక్కడొక లైను మురళి ఈల వేస్తూ పాడుకోవటం నేను చాలా సార్లు గమనించాను. కానీ అందులో అతను నేర్పరితనాన్ని సంపాదించినదీ, ఒకసారి స్కూలు వార్షికోత్సవం సందర్భంలో పాటల పోటీలు జరిగినప్పుడు కానీ నాకు తెలియలేదు.

పోటీకి పేర్లు ఇచ్చిన అబ్బాయిలందరూ పాడటం అయింది. చివర్లో ఈ కార్యక్రమాలన్నింటికీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న తెలుగు మాస్టారు మైక్‌లో ఒక అనౌన్స్‌మెంట్ చేశారు.

"ఇప్పుడు మురళీధర్ అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి ఒక పాటని పూర్తిగా ఈలతోనే పాడి వినిపిస్తాడు. ఇది పోటీలో చేర్చబడలేదు. ఇంతవరకూ జరిగిన పోటీ ఫలితాల నిర్ణయం జరిగే వరకూ, మురళీధర్ మీకు తన ఈలపాట వినిపిస్తాడు."

అసలు మురళి ఎప్పుడు మాస్టారికి చెప్పాడో, ఆయనకి ఎలా తెలిసిందో అన్నదానికంటే, ఒక పాట అంతా పూర్తిగా ఈలతోపాడగలడా! అన్న ఆశ్చర్యమే ఎక్కువ కలిగింది నాకు, మిగతా అందరు విద్యార్థుల లాగానే.

"జిస్ దేశ్‌మె గంగా బహతీహై" అనే పాటను మూడు నిముషాలపాటు మురళి పాడుతోంటే, అందరూ చెవులప్పగించి విన్నారు. పాట అవగానే వినవచ్చిన చప్పట్లతో చెవులు పగిలిపోతాయేమో అనిపించింది. చిత్రం ఏమిటంటే మురళి ఈలపాట పోటీలోకి చేర్చకపోయినా, అది హెడ్‌మాస్టారికి, జడ్జీలుగా వ్యవహరించినవారికి ఎంతగ నచ్చిందంటే, మురళికి ఒక ప్రత్యేక బహుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

ఎందుకో తెలీదుగానీ నాకిదంతా సంతోషాన్ని కలిగించలేదు. కార్యక్రమం అయిన వెంటనే మురళి స్నేహితులు కొందరు స్టేజిమీదినుండి దిగివస్తున్న మురళికి ఎదురువెళ్ళి ఏకకంఠంతో మెచ్చుకుంటున్నారు.

మా ఊరి చిన్నరైతు కొడుకు, ప్రతిరోజూ నావెంట వచ్చే మురళి ఇంతమందిలో ఇంత పేరు నిపొందటం నాకు ఈర్ష్యని కలిగించింది. అసలు ఇంత బాగా ఈలపాట పాడటం ఎలా నేర్చుకున్నాడా అనే ఆశ్చర్యమూ ఉన్నదొకవయిపు. రెండు మూడు రోజులపాటు మురళితో సరిగా మాట్లాడలేకపోయాను. అతను మాత్రం ఇదేమీ పట్టించుకున్నట్లు కన్పించలేదు.

చదువులో ఇద్దరం పాసుమార్కుల వాళ్ళమే, అయినా ఇద్దరం చదివేతీరులో చాలా తేడా ఉండేది. మా ఇంట్లో అందరం టయింప్రకారం చదువుకోవాలి. మా నాన్నగారొక పద్ధతి ప్రకారం, క్రమశిక్షణలో పెంచారు మమ్మల్ని. నన్నయితే ఒక వయసు వచ్చిన తర్వాత కోపగించటం, కొట్టటం మానేశారు కానీ, ఇంటి పెద్దకొడుకుగా నా బాధ్యత ఏమిటో ఎప్పుడూ తెలియజెప్పటానికి ప్రయత్నించేవారు. అవన్నీ అప్పట్లో నాకు పూర్తిగా అర్థం అవకపోయినా, ఆయనకి ఇష్టంలేని పనులు చేయటం, ఆయన మనసును నొప్పించటం నాకు నచ్చేదికాదు. ఇంట్లో ఉన్నంతలో ఎక్కువ సమయం చదువులోనే గడిపేవాణ్ణి. ఒట్టిగా పాస్ అవటంకాదు మంచి మార్కులు తెచ్చుకోవాలి అనిపించేది. మా నాన్నగారు చెప్పినట్లు శ్రద్ధగా చదివి, పెద్ద పెద్ద డిగ్రీలు సంపాదించుకుని మంచి ఉద్యోగం చెయ్యాలి – ఇదే నా ధ్యేయం.

మురళి పద్ధతే వేరు. సాయంత్రాలు అన్నీ పూర్తో మిగతా పిల్లలతో చేరి ఆటల్లోనే గడిపేసేవాడు. ఉదయం త్వరగా లేచే అలవాటు అసలు లేదు. ఆదివారాలు సెలవురోజుల్లో ఇంటి పట్టున వుండకుండా ఒంటరిగానో, ఒకరిద్దరు స్నేహితులని వెంటవేసుకునో, ఏ మామిడి తోటలోనో ఈలపాట పాడుతూ, తిరుగుతూ ఉండేవాడు. అసలెప్పుడు పుస్తకం పట్టి చదువుతాడో తెలిసేది కాదు. కానీ పరీక్షల్లో పాస్ మార్కులకి మాత్రం ఎప్పుడూ పోకాలేదు. నా కన్నా ఎప్పుడూ కాస్త ఎక్కువే వచ్చేవి కూడా. ఇదీ నాకు బాధాకరమే.

అప్పట్లో కొత్తగా సంగీతం మాస్టారొకాయన ఎక్కడ ఊరినుంచి వచ్చి, రోజూ మా ఊరి కరణంగారి కూతురికి సంగీతం నేర్పటం మొదలుపెట్టారు. మురళి ఈ సంగీత పాఠాలు ఎప్పుడు, ఎలా విన్నాడో ఎవరికీ తెలీదుగానీ, మెల్లగా కొన్ని త్యాగరాజ కృతులు కూడా ఈలపాటతో పాటడం నేర్చేశాడు, కొన్ని నెలలలోపునే.

చిత్రం ఏమిటంటే తన ఈలపాటని అందరి ముందూ పాడి, 'శభాష్' అనిపించుకోవాలనే ఇష్టం ఏమీ ఉన్నట్లు కనిపించలేదు మురళికి. ఎవరయినా

## కార్లకు క్రొత్త పరికరం!

పరిచయంలేని రోడ్లపైన ప్రయాణం చేసేటప్పుడు, దృష్టి అంత స్పష్టంగా లేని సమయాల్లో వుపయోగించేందుకు జపానులోని హోండా మోటారు కంపెనీవారు క్రొత్త పరికరాన్ని తయారుచేశారు. ఎలక్ట్రో గైరో–కేటర్ అనబడే యీ పరికరంలో పదహారు చిన్న మైక్రో కంప్యూటర్లు వుంటాయి. ఒక చిన్న తెరకు రోడ్డుమ్యాపు నమర్చి, దానిపై బయలుదేరుతున్న ప్రదేశాన్ని, గమ్యస్థానాన్ని గుర్తిస్తారు. కారు బయలుదేరిన తరువాత, ఒక హీలియం గైరోస్కోపు కారు సరైన మార్గంలో వెడుతున్నదీ, లేనిదీ, ఎంత వేగంతో పోతున్నదీ తెలియజేస్తుంది!

ఎప్పుడయినా అడిగినా ఎలాగో తప్పించుకోవాలని చూడటం నాకు తెలుసు

నేను అడగనే అడిగాను, "ఇంత బాగా పాడటం అభ్యాసం చేశావుకదా ! అందరి ముందూ పాడమంటే పాడవు ఇంకెవరి కోసం నీ పాట ?" అని. ఆశ్చర్యంగా చూశాడు మురళి "ఒకరి కోసం అనేమిటి? నా కోసం నేను పాడుకుంటాను పచ్చని చెట్లనీ, ప్రకృతి అందాలనీ చూస్తూ పాట పాడు కుంటే ఎంత బావుంటుందో "

అతడి మాటలు నమ్మాలనిపించింది ఎందు కంటే మురళి ఒంటరిగా ఏ మామిడి చెట్టుకిందో, ఎండు ఆకులమీద పడుకుని పాడుకునేటప్పుడు, అతని ముఖంలో ఎంత సంతోషం, ఉత్సాహం కనిపిస్తాయో నేను గమనించాను అదే నలుగురి ముందు బలవంతంమీద పాడేటప్పుడు, ఊపిరి బిగించి అయిష్టంగా పాడేసి, పాట అవగానే తేలిగ్గా ఊపిరి వదిలేసి అక్కడినుంచి తప్పించుకు వెళ్ళి పోతాడు

* * *

కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేరిన తర్వాత, నాకూ మురళికీ మధ్య దూరం మరింత ఎక్కు వయింది ఇద్దరికీ కాలేజీకి వెళ్ళేందుకు సైకిళ్ళు వొచ్చాయి నాది కొత్త సైకిలు మురళిది సెకండ్‌హాండ్‌లో కొన్నది రాను రాను కాలేజీకి కలిసి వెళ్ళటం, కలిసి రావటం అప్పుడప్పుడూ కాకతాళీయంగా మాత్రమే జరిగేది

మురళి ఇష్టం అయితే కాలేజీకి వస్తాడు లేకపోతే దారిలో, ఏ తోటలోనో రోజంతా గడిపి సాయంత్రం ఇల్లు చేరటం కాలేజీ వరకూ వచ్చినా, ఏ ఫ్రెండో మేటినీకో, ఊరికే రోడ్లవెంట తిరగ టానికో పిలిస్తే వెంట వెళ్ళిపోవటం ఇదీ అతని తీరు నా కిలాంటివన్నీ పడవు ఒక్క క్లాసుకూడా తప్పకుండా ప్రతీరోజూ ఉదయం నుంచీ సాయంత్రం వరకూ కాలేజీలో ఉండేవాణ్ణి

మురళి చేస్తున్న పనులన్నీ వాళ్ళ నాన్నకి తెలియకుండా పోలేదు ఎందుకంటే అతనెప్పుడూ ఏదీ రహస్యంగా, దొంగగా చేసింది లేదు ఆయన నయానా భయానా చెప్పటం అయి నాతో మొర పెట్టుకున్నాడు, "నువ్వయినా బుద్ధి చెప్పు బాబూ నీ స్నేహితుడికి" అని అతను 'నీ స్నేహితుడు'

# గడ్డిపూవు

అనటం ఏమిటో అసహజంగా వినిపించింది నా చెవులకి

"ఎందుకిలా చేస్తున్నావు, మీ నాన్న బాధ పడుతున్నాడు పాపం," అనడిగాను మురళీధరాన్ని

"ఏమిటో రాజా ! నాకు ఆ క్లాస్‌రూమ్‌లో ఉన్నంతసేపూ ఊపిరి ఆడినట్లుండదు ఎప్పుడెప్పుడు బయటపడతామా అనిపిస్తుంది అయినా మన పుస్తకాల్లో ఉన్న పాఠాలు మనమే చదువుకోవచ్చు, ఆ లెక్చరర్లు చెప్పేదేముంది పెద్దగా ఏ పుస్తకం తీసి చదివినా నాకు సులభంగా అర్థం అవుతుంది ఇంక కాలేజీకి రోజూ వచ్చి కూర్చోకపోతే ఏం ?"

అని మురళి అన్న మాటల్లో నిజానికి నన్ను ఉద్దేశించి అన్నదేమీలేదు కానీ నేను మాత్రం అప్పుడు, నేను తెలివితక్కువవాణ్ణి గనుకనే ప్రతీరోజూ క్లాసులకి వెళుతున్నానని ఎద్దేవా చేసినట్లు భావించాను అందుకే అటువయిన, అతని కింకెప్పుడు బుద్ధిచెప్పే పని నెత్తినేసుకోలేదు

ఎప్పటిలాగా మొదటి సంవత్సరం పాస్ మార్కులు వచ్చాయి మురళికి నేను మాత్రం నానా అవస్థపడి సెకండ్ క్లాస్ తెచ్చుకున్నాను అది నా దృష్టిలో ఒక ఘనవిజయం అయింది మా నాన్నగారి ఆశయాలకి అనుగుణంగా, చదువు కుంటున్నానని గర్వంగా, తృప్తిగా ఉండేది నాకు

ఇంటర్మీడియెట్ అయిన తర్వాత మురళి మళ్ళీ కాలేజీకి రాలేదు వాళ్ళనాన్న, ఇంకా పైకి చదివించటం తన వల్లకాదని మానుకున్నాడు కానీ చదువు ఆగిపోయిందనే బాధ కించిత్తు కూడా మురళికి కలిగిందని నేననుకోను అతను అందు కోసమే కాచుకుని ఉన్నవాడిలా, మరింత సంతోషంగా, ఉత్సాహంగా, జైలునుంచి విడుదల అయినవాడిలా తిరుగుతూ ఉండేవాడు చదివిన చదువుతోనే, పట్నం వెళ్ళి ఏదో ఉద్యోగం సంపాదించుకుంటాడని అతని తండ్రి పెట్టుకున్న ఆశకూడా తీరలేదు

ఏదీ పట్టనివాడిలా తిరగటం, బుద్ధి పుట్టిన రోజు తండ్రి వెంట పొలానికో తోటకో వెళ్ళి పని చేయటం అలవాటు చేసుకున్నాడు వాళ్ళనాన్న రాను రాను, తమ పొలం పనులు అన్నీ మురళికే అప్ప గించేసి, బయట వేరే పొలాల్లో, తోటల్లో పనులకి వెళ్ళి డబ్బు సంపాదించటం మొదలుపెట్టాడు

కొడుక్కు మెల్లిగా పెళ్ళి ప్రయత్నాలు చేయటం కూడా ప్రారంభించేశాడు

* * *


నేను బియ్యే రెండో సంవత్సరం చదువుతూ ఉండగా మురళి పెళ్ళయింది అప్పుడు నేను హాస్టల్లో ఉండి చదువుతున్నాను మురళి పెళ్ళికి వెళ్ళాలని, పెళ్ళికూతురు ఎలా ఉన్నదీ చూడాలని నాకు ఉబలాటంగా ఉన్నా మా నాన్నగారికి జడిసి ఊరుకున్నాను "మురళీధరం పెళ్ళి పత్రిక నీకు వచ్చి ఉంటుంది అయినా నువ్వేమీ ప్రత్యేకంగా కాలేజీలో క్లాసులు పోగొట్టుకుని రానక్కర్లేదు మనింటినుంచి ఒక్కరం వెళితే చాలు" అని ఆయన రాసిన ఉత్తరం, పెళ్ళి పత్రిక కన్నా ముందే నా దగ్గర చేరింది తరువాతెప్పుడో సెలవులకి ఊరు వెళ్ళినప్పుడయినా, నా అంతట నేను వాళ్ళింటికి వెళ్ళటం చేయలేకపోయాను ఎందుకంటే, ఇద్దరం ఒకరి ఇంట్లో ఒకరు కలుసుకుని కబుర్లు ఆడుకునే స్నేహం ఎప్పుడూ చేయలేదు, ఊరికే ఏ వీధిలోనో ఎదురుపడి పలకరించుకోవటం తప్ప


మురళీధరం భార్య చాలా చక్కగా, అందంగా ఉంటుందని నాకు మా చెల్లెలు చెప్పి, ఆ అమ్మాయి పెళ్ళయి నెల దాటక ముందునుంచే భర్తకీ, మామకీ భోజనాలు తీసుకుని స్వయంగా పొలాలకీ, తోటలకీ వెళుతోందట అని కూడా అదే చెప్పింది

ఒకరోజు అదేపనిగా భోజనాల సమయంలో పొలాల వయిపు వెళ్ళాను మరేదో పనిమీద వచ్చి అటు మురళిని పలకరించబోయినట్లుగా కనిపించాలని ప్రయత్నం నా ప్రయత్నం ఫలించింది కూలీలకి ఎడంగా కొంచెం దూరంలో ఒక చింత చెట్టు కింద చాపమీద కూచుని ఉన్నారు మురళి, అతని భార్య వడ్డించిన భోజనంలో చేయి పెడుతున్నవాడల్లా నన్ను చూసి లేచివచ్చేశాడు మురళి "హలో రాజూ రా, భోంచేద్దాం," అని పిలిచాడు "వద్దు మీరు కానియ్యండి నేను వస్తాను నాదిప్పుడే అయింది "

"ఎప్పుడొచ్చావ్ ఊర్నించి "

ఏవో నాలుగు మాటలు సాగేయి మా చెల్లాయి చెప్పింది నిజమే ఆ అమ్మాయి బంగారం బొమ్మలాగుంది ఆ మాటకొస్తే మురళినీ అందగాడనే చెప్పుకునేవారు అంతా !



"మొత్తానికి పెళ్ళి చేసుకుని ఒక ఇంటివాడి నయ్యావన్నమాట" అన్నాను

త్వరలో తండ్రివి కూడా కాబోతున్నానని మురళి సమాధానం చెపుతోంటే, ఏమిటో నాకు అదోలా అన్పించింది శుభ్రంగా చదువుకోకుండా, ఈ పొలాల పనులు చేస్తూ, అప్పుడే పెళ్ళి, సంసారం తలకెత్తుకోవలసి వచ్చిందే అన్న బాధ కించిత్తు కూడా మురళి మాటల్లోగానీ, ముఖంలోగానీ కనిపించలేదు ఎప్పటిలాగే నవ్వుతూ కబుర్లు చెప్పాడు.

"ఎలా ఉంది జీవితం?" అనడిగితే, "బ్రహ్మాండంగా ఉంది చెట్లకింద పడుకుని, ఆకాశాన్నీ, పక్షులనీ చూస్తూ ఈల పాటలు పాడుకుందుకు బాగా తీరుబాటు దొరుకుతోంది" అన్నాడు మురళి

'నాకే గనుక ఇలా ఆర్థిక ఇబ్బందులవల్ల చదువు ఆగిపోయి ఉంటే, నేనెంతగా బాధపడి ఉండేవాణ్నో! ఈ పల్లెలో, ఈ పొలం పనులు చేయాల్సివస్తే ఎంత కష్టంగా అనిపించేదో' అనుకున్నాను

అయినా పెద్దగా చదువుకోవాలనీ, ఉద్యోగం చేయాలనీ మురళి కెప్పుడూ లేదు "ఏం చదువులో, ఎంత చదివేక అయినా, ఉద్యోగం అనగానే మరొకడి ముందు తలవంచి పనిచేయటమే కదా? అంతకన్నా స్వశక్తితో చేయగలిగిన పని చేసుకోవటం నయం" అతను కాలేజీలో చదివే రోజుల్లోనే మరొక స్నేహితుడితో అనటం నేను విన్నాను


"అయితే మరి నువ్వెందుకు చదువుతున్నావోయ్?" అని అవతలివాడు అడిగితే, "చదువుకోవటం అంటే ఉద్యోగం కోసం మాత్రమే అని నేనెప్పుడూ అనుకోలేదు మనం ఏ రకంగా జీవించదలచుకున్నా, మనిషన్నవాడికి, అంతో ఇంతో చదువు ఇచ్చే జ్ఞానం అవసరం అనిపిస్తుంది" అని చెప్పేవాడు మురళి


అలాంటివాడు ఇంటర్మీడియేట్ కూడా పూర్తి చేయలేకపోయానే అని బాధపడకపోవటంలో ఆశ్చర్యం ఏమీలేదు తను కోరుకున్న విధంగానే జీవిస్తున్నాడు

దారివెంబడి వస్తూ ఈ మట్టి పిసుక్కునే మురళీధరానికి, అంత అందమయిన అమ్మాయి ఎలా భార్య అయిందా అని ఆశ్చర్యపోయాను తర్వాత తెలిసింది, ఆ అమ్మాయికి తల్లీ తండ్రీ లేరని, వాళ్ళవాళ్ళు బాగా పేదవాళ్ళని "ఆహా! అలాగా" అనుకున్నాను కాస్త తృప్తికూడా పడ్డానేమో!

* * *




నేను బియ్యే పరీక్ష రాసి ఇంటికి రావటమూ, ఏదో పేరు లేని జ్వరంతో తీసుకుని మా నాన్నగారు పోవటం ఒకే రోజున జరిగాయి ఈ సంఘటనతో నా ఆశలన్నీ తల్లక్రిందులయిపోయి కొన్నాళ్ళు పిచ్చివాడిలా అయిపోయాను చాలా కష్టపడి పరీక్షలు వ్రాశాను ఈ ఏడు ఏ కోచింగ్ స్కూల్లో అయినా చేరి చదివి ఐ ఏ ఎస్ చేయాలని అనుకున్నాను

ఇప్పుడింక ఆ కోరిక తీరే ఆశలేదు సరికదా మా చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు ఎట్లా చేయాలా? అని దిగులు పట్టుకుంది పొలం పని నాకెప్పుడూ అలవాటు లేదు అలాంటిది అందుకు పాలెగాళ్ళమీద ఆధార పడితే రావలసిన ఆదాయం సరిగా రాదేమో, ఏంచేయాలి అని నేను వ్యధచెందుతున్న సమయంలో, నా చదువుకోసం ఎవ్వరికీ తెలీకుండా మా నాన్నగారు చేసిన అప్పులవల్ల అసలుకే మోసం వచ్చే పరిస్థితి ఏర్పడింది ఊరి పెద్దలంతా కలిసి పరిష్కరించి నా చేతుల్లో సగం ఆస్తిని మిగిల్చారు మురళీధరం

# గడ్డిపూవు

నాన్న తనే వచ్చి, మా పొలం అంతా కౌలుకు తీసుకుంటానంటే మరో దారి లేక సరేనన్నాను

ఒక ఏడాది గడిచింది అప్పటికి ఇంట్లో బాధ్యతలు, ఒత్తిడులతో ఎంతగా నలిగిపోయానంటే ఇంట్లోనించీ ఎక్కడికయినా పారిపోదామా అనిపించేది ఏ ఉద్యోగమయినా చూసుకుని వెళ్ళిపోదామంటే మా అమ్మ బాధపడుతుందని భయం ఈ లోపల చిత్రంగా ఈ పరిస్థితులనుండీ విముక్తి పొందగల మార్గం కనిపించింది

మా బంధువులొకరు నాకొక పెళ్ళి సంబంధం తెచ్చారు అమ్మాయి ఏం చదువుకోలేదు ఫొటోలో చూశాము — పెద్ద అందగత్తె కాదు, అనాకారీ కాదు కానీ నన్నాకర్షించిన దొకటి ఉంది వాళ్ళకి బాగా ఆస్తి ఉంది కనీసం యాభయి వేలయినా కట్నంగా ఇస్తారని తెలిసింది ఏభయివేలు పెట్టి మా చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు సులభంగా జరిపించెయ్యవచ్చు నాకు బాగా నచ్చిన మరొక విషయం ఇల్లరికం వెళ్ళటం. ఇదే మా అమ్మకి అభ్యంతరం అయింది "పెద్ద కొడుకువి, నువే పరాయి ఇంటికి వెళ్ళిపోవటం ఎంత అప్రదిష్ట!" అని గోలపెట్టింది

కానీ నేనివేమీ పట్టించుకునే స్థితిలో లేను ఆవిడకి ఎన్నో విధాలుగా నచ్చజెప్పి, పెళ్ళికి ఒప్పించాను, అయిష్టంగానే అయినా

నా పెళ్ళికి ముందే మా చెల్లాయిల పెళ్ళిళ్ళు అయ్యే ఏర్పాట్లు చేసుకొన్నాను ఉన్న పొలాలని, అమ్మకీ, తమ్ముడికీ వదిలేసి నా దారిన నేను వెళ్ళిపోయాను

నేను అనుకున్న ప్రకారం ఐ ఏ ఎస్ అయితే రాశాను కానీ సెలక్షన్ మాత్రం రాలేదు మామగారి ఇంట్లో చేరి ఆయన సహాయంతో అంత శ్రద్ధగా వ్రాసిన పరీక్ష అలా అయినందుకు కలిగిన నిరుత్సాహం కొన్ని నెలలపాటు ఉండిపోయింది నాలో దీనికితోడు చదువెక్కువగా చదవకపోయినా, డబ్బు తెచ్చిపెట్టిన గర్వంతో, ఇంట్లో గారాంతో పెరిగిన మా ఆవిడ నాకేమీ సానుభూతి చూపించక పోగా, కాస్త తేలికపరిచి మాట్లాడటం కూడా చేసేది

ఇల్లరికంలో ఉన్న 'మజా' ఏమిటో అనుభవించి మరీ తెలుసుకున్నాను అప్పుడుగానీ ఈ పెళ్ళి చేసుకుని ఎంత పొరపాటు చేశానో నాకు తెలిసి రాలేదు కానీ తప్పించుకునే వీలు ఎక్కడుంది, మాటకి కట్టుబడిన తర్వాత? మెల్లిగా నాకొక వ్యక్తిత్వం ఉన్నదన్న విషయం కూడా మరచిపోయి బ్రతకటం నేర్చుకున్నాను

మా మామగారి ప్రాపకంతో ఒక బేంకులో క్లర్క్‌గా ఉద్యోగం సంపాదించుకున్నాను చాలా ఏళ్ళపాటు మా ఊరి వయిపు వెళ్ళాలిసిన అవసరం నాకు కలగలేదు


* * *

ఇద్దరు పిల్లలకి తండ్రినవటం తప్ప, గడిచిన పది సంవత్సరాల్లో నా జీవితంలో చెప్పుకోదగ్గ మార్పు అంటూ ఏదీ కనిపించలేదు రోజులు యాంత్రికంగా గడుస్తున్నాయి బ్యాంక్ మేనేజర్ హోదా వచ్చి రెండు సంవత్సరాలయింది ఇందుకొంత నేను పాసయిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలు కారణం అయినా, మొత్తంమీద మా మామగారి ఆస్తి, ప్రాపకమూ, బేంకులో ఆయన డిపాజిట్లే ఎక్కువగా పనిచేశాయను కుంటాను

మా అమ్మ చనిపోయింది తమ్ముడు ఇంజనీరింగ్ పాసయి ఉద్యోగం చేసుకుంటున్నాడు అమ్మకు అనారోగ్యంగా ఉన్నదని నేను బయలుదేరుతున్నప్పుడే మా మామగారు సలహా ఇచ్చారు, ఊళ్ళో ఉన్న ఆస్తి పంపకం అంతా చూసుకుని ఒకేసారి అమ్మేసి వస్తే బావుంటుందని ఆయన ఇచ్చేది సలహా అయినా అది శాసనంతో సమానం అని నాకు తెలుసు

అన్నదమ్ములిద్దరం కలిసి అమ్మకి చెయ్యవలసిన కర్మలన్నీ బాగా డబ్బు ఖర్చుచేసి బ్రహ్మాండంగా నలుగురూ మెచ్చుకునే విధంగా చేశాము డబ్బు ఇవ్వటం నావంతు పనులన్నీ సక్రమంగా

మానస ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాద్) వారు ప్రముఖ దర్శకుడు శ్రీ కమలాకర కామేశ్వరరావు గారికి ఇటీవల ఘన సన్మానం చేశారు. ఆ సందర్భంలో ఆయనకి సన్మానపత్రాన్ని అందజేస్తున్న శ్రీ జి వెంకటేశంగారిని చిత్రంలో చూడవచ్చు



# ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

**జె. ఆర్ డి - విజయువాడ**

ఈ బాధ భరించరానిదిగా వుంది ఈ మనిషిలో మార్పు వస్తుందని ఆశలేదు

★ ఓర్పు—నేర్పు ఈ రెండూ ఉన్న ఆడది తనవారిని చుట్టూ తిప్పుకోగలదు వినలేదా? భరించిన బాధలే—తీయని తలపులు అవుతాయి

**బి వి. వి - కోనసీమ**

ప్రతి విషయంలోనూ తానే గెలవాలనుకొనే వారిని ఏమనాలి?

★ తెలివి తక్కువవాళ్ళ అనాలి కొన్ని సమయాలలో - గెలుపు సహితం వోటమిగా తోస్తుంది

**సిహెచ్ వి ఆర్ - కొంకశింగి**

ఆడదంటే అర్థం ఏమిటి? మగవాడిలాగా ఆడదీ మళ్ళీ పెళ్ళి చేసుకుంటే ప్రతి నిముషం చాల దెబ్బ కొడుతుంది దీనికి కారణం — అలుసా? లోకువా? ఆచారమా? అరిటాకువంటిదనా?

★ ఏం కాదు — పురుష సమాజం కదా ఇది అంచేత ఏం అన్నా ఆడదాన్ని తప్పులేదన్న మొండి నమ్మకం

**ఎమ్ వి ఆర్ — విశాఖపట్నం**

పదిమందీ చెప్పినా కొన్ని విషయాలు నమ్మ రెందుకు?

★ సాక్ష్యం లేక!! (పదిమంది చెప్పినదాని కంటే - ఒక్క ప్రత్యక్ష సాక్షికి బలం ఎక్కువ)

**పి జి కె పి - బౌధ్‌రాజ్ (ఒరిస్సా)**

కెన్ యూ ప్లీజ్ టెల్ వుచ్ సైకిల్ హేజ్ నో వీల్సు అండ్ నెవ్వర్ రన్స్?

★ చంపావయ్యా పట్నాయక్! ఇంగ్లీషు తెలుగులో రాసేసరికి — ప్రాణం పోయింది జీవిత చక్రం తిరిగేదీ చక్రాలు లేనిదీ కాదా?!

**డి ఆర్ ఎమ్ - హైదరాబాదు**

న్యాయం కావాలిలో టేప్‌రికార్డర ద్వారా ఆ అబ్బాయే గర్భ కారణం అని నిరూపించింది కాని ఆమె చెల్లెలే తండ్రి గొంతు ఇమిటేట్ చేసింది అలాగే ఇదీ చేశారని అబ్బాయి ఆరోపించాడనుకోండి కేసు ఏమవుతుంది?

★ కొట్టేస్తారు! అది సినిమా కోర్టు మరిచి పోకండి సినిమాల్లో సీను బలమే చూడాలి కేసు బలం కాదు

**బి పి ఆర్ - తాపేశ్వరం**

మానవ సేవే మానసక్షోభ? కామెంట్?

★ చిత్తం మీలాంటివారికి — కాని సేవా తత్పరులకి కాదు మీలాంటివారి మానసక్షోభ — సేవంతా తమని దాటిపోతోందని!

**కె ఎస్ ఆర్ - అనంతపురం**

సృష్టిలో తీయనిది స్నేహం అని అంటారు మరి స్నేహంలో తీయనిది ఏమిటి? నా స్నేహితులు నన్ను పొగుడుతారు కాని నా వెనక చెడు చెపుతారు?

★ మీ స్నేహితులు తీయని స్నేహితులు కారని దాని అర్థం నిజమైన స్నేహితుడు ఆకలిగొనిన పులి లాంటివాడు తన స్నేహితులని వెనకేదేనా అనుకున్నా కట్ చేస్తాడేగాని పురాణం విన్నట్టు విని ఆనందించడు సృష్టిలో తీయనిది స్నేహం అయితే - స్నేహంలో తీయనిది రక్షణ

**జి ఎమ్ బి - విజయువాడ**

మీ జవాబులు చదవక మునుపు ఆడవాళ్ల ద్దతులు నచ్చేవి ఇది చదివాక, మగవారిని శత్రువులుగా భావించే అల్ప మనస్తత్వం కలవారు కూడా వుంటారని తెలుస్తోంది?

★ శుభం! చదివి చదివి తెలుసుకుంటూ వుండడం మంచిదేగాని — చదివిన దానినిపట్టి ఉద్దేశ్యాలు మార్చుకుంటూపోతే — మీ బుద్ధి అష్టావక్రుడి డోలులాగా తయారవుతుంది

**ఉ ఎస్ - హైదరాబాదు**

కాంత ఎక్కనుంటే కవిత బాగా వస్తుం దంటారు మరి కాంతే కవిత బాగా రాయాలంటే?

★ ఏమీ అక్కరలేదు ఏ వంట చేస్తూనో, పిల్లలకు అన్నం పెడుతూనో వూహించుకుని, టైము దొరికినప్పుడు కాగితంపై — పెడుతుంది ●

---

జరిపించటం మురళీధరం నాన్న రఘురామయ్య వంతు భూమి అమ్మకం విషయం కూడా అతనికే చెప్పి ఉంచాను

తమ్ముడు తనకు సెలవులేదని వెళ్ళిపోయాడు అమ్మకం అయింతర్వాత తనవంతు డబ్బు పంపెయ్యమని చెప్పేసిపోయాడు మురళీధరంని ఒకటి రెండుసార్లు చూడటం అయిందిగానీ, ఈ హడావిడిలో మాట్లాడటం కుదర్లేదు

మా ఊళ్ళో నేను పనిచేసే బ్యాంకు వాళ్ళదే బ్రాంచీ ఒకటి రెండేళ్ళ క్రితం తెరిచింది ఆ బ్రాంచీ మేనేజరు నాకు తెలిసినతను ఉన్నాడని చూద్దామని వెళ్ళానొక రోజు అక్కడ కనిపించాడు మురళీధరం

అతనే పలకరించాడు "బ్యాంక్‌లో లోన్‌కి ప్రయత్నిద్దామని వచ్చాను" అన్నాడు, నేను అడగక ముందే

"ఉహు మేనేజర్ నాకు తెలుసు" అన్నాను, ఏమయినా సిఫార్సు చేయమంటాడేమోనని

అతనదేమీ పట్టించుకోనట్లు, "భూములన్నీ అమ్మేస్తున్నావటకదూ? మా నాన్నకి తనే కొనాలని ఉంది అంటుకని"

ఇద్దరం కలిసే లోపలికి వెళ్ళాం మేనేజర్ మురళికి చేస్తున్న మర్యాద చూస్తే, బాగా డిపాజిట్లు ఉన్నాయి కాబోలు వీళ్ళకి అనిపించింది అయితే బాగానే ఉన్నదన్న మాట సంపాదన అనుకున్నాను

వాళ్ళిద్దరూ మాట్లాడుతూ ఉంటే చూస్తూ కూర్చున్నాను మురళీధరంలో పెద్దగా మార్పు ఏమీలేదు చంపల దగ్గిర ఒకటి రెండు తెల్ల వెంట్రుకలు తప్పిస్తే అప్పటి తీరులోనే ఉన్నది క్రాపు తెల్లటి ఖద్దరు పైజమా, లాల్చీలో హుందాగా కనిపిస్తున్నాడు, బుగ్గలు కొద్దిగా ఉబ్బినట్లున్నాయి అప్పటి తుమ్మెద రెక్క మీసాలే కొంచెం నలుపుకి తిరిగిన పెదవుల వయిపు చూస్తే ఈలపాట గుర్తొచ్చింది ఇప్పుడు కూడా పాడుతూనే ఉన్నాడో, మానేశాడో అనుకున్నాను

బయటికి వచ్చిన తర్వాత, "పొలాలవయిపొక సారి రారాదూ?" అన్నాడు "మధ్యాన్నం వస్తాను," అని చెప్పాను

భోజనం అయిన తర్వాత బయుదేరి వెళ్ళాను

పదహైదు సంవత్సరాల క్రితం, ఇలాగే ఇదే పొలానికి వచ్చాను ఆ రోజు చూసిన దృశ్యమే ఇవాళా ప్రత్యక్షం అయింది కాకపోతే మురళీధరం మూడో కొడుకు నాలుగేళ్ళవాడు ఎక్స్ట్రాగా కనిపిస్తున్నాడు

చింతచెట్టుకింద చాపమీద కూర్చుని ఉన్నారు ముగ్గురూ కరియర్లోంచి భోజనం తీసి ఆకుల్లో వడ్డిస్తోంది మురళి భార్య వాళ్ళని డిస్టర్బ్ చేయద్దని, కావాలనే కొంచం దూరంగా ఓ కొబ్బరి చెట్టుచాటున నిలుచున్నాను దిక్కులు చూస్తూ మధ్యాహ్నపు ఎండ బట్టతలని కాల్చేస్తున్నా అక్కడి నించి కదలాలనిలేదు

ఇలా తోటల్లో, చెట్లకిందా భోజనాలు చేయటాన్ని, పట్నాల్లో పిక్నిక్‌లంటారు పట్నవాసుల కిలాంటివి ఎప్పుడో ఎన్నాళ్ళకో ఒకసారికాని వీలుపడదు ఇక్కడ వీళ్ళకి ప్రతీరోజూ పిక్నిక్కే ఇక్కడినించీ చూస్తూవుంటే, అల్లంత దూరంలో నవ్వుకుంటూ, కబుర్లు చెప్పుకొంటూ భోంచేస్తున్న ముగ్గురూ, చుట్టూతా ఉన్న ప్రకృతిలో ఒక భాగంలా కలిసిపోయి కనిపిస్తున్నారు

భోజనాలు అయ్యాయి ఆకులు తీసేసి, కేరియర్ సర్దటం అయింది చెట్టుకి ఆనుకుని జారగిలబడి కూర్చున్నాడు మురళి, భుక్తాయాసం తీర్చుకుంటున్నవాడిలా నేను అలా భోంచేసి ఎన్నాళ్ళయిందో నాకే గుర్తులేదు

సన్నగా ఈలపాట పాడుతున్నాడు మురళి పిల్లవాడు అతని ఒడిలో తల పెట్టుకుని వింటున్నాడు అయితే ఇప్పుడుకూడా తన హాబీని వదల లేదన్నమాట అనుకుంటూ, ఆ పాటని వింటూ, అలాగే మట్టిలోకి జారి ఎప్పుడు చతికిలబడ్డానో నాకే తెలియదు

ఎంత ఆనందంగా ఉంది మురళి జీవితం అనుకుంటే, ఎప్పటిలాగే నాలో కొద్దిగా ఈర్ష్య కలిగింది కానీ పెరిగిన వయసువల్ల, ఆలోచనా విధానంలో కొంత మార్పు కలిగినందు చేతనేమో, ప్రేక్షకుడిలా చూస్తూ ఉండిపోయాను

ఏనాడూ, ఏ ఆశలూ, ఆశయాలూ లేకుండా, ఎవరి మెప్పూ కోరకుండా, తన సంతోషం, సంతృప్తి కోసం, తనకు నచ్చిన విధానంలో జీవితాన్ని గడుపుతూ వస్తున్న ఈ మురళీధరం పొందగలుగుతున్న సంతోషాన్ని చూస్తుంటే నాకు వింతగా ఉన్నది నాకు తెలీకుండానే, 'నాలో ఉన్న లోపం ఏమిటి? అతన్ని చూస్తుంటే నాకెందుకు అసూయగా ఉంది' అని ఆలోచిస్తూ ఉండిపోయాను ★